## పాఠము - 41

# (అల్లాహ్ ప్రసాదించిన భాగ్యమును తిరస్కరించుట)

يَعۡرِفُونَ نِعۡمَتَ ٱللَّهِ ثُمَّ يُنكِرُونَهَا وَأَكۡثَرُهُمُ ٱلۡكَٰفِرُونَ ۝٨٣

"వారు అల్లాహ్ యొక్క భాగ్యమును గుర్తించి కూడా తిరస్కరిస్తారు. వారిలో చాలా మంది కృతఘ్నులు" పై వాక్యము వివరణలో ముజాహిద్(రహ్మతుల్లాహ్ అలైహ్) ఈ విధముగా విశదీకరించెను: "ఏ వ్యక్తి అయినా ఈ ధనము నా పిత్రార్జితము అని పలుకుట, అల్లాహ్ ప్రసాదించిన భాగ్యమును తిరస్కరించి నట్లు." ***(16:83)***

ఔన్ బిన్ అబ్దుల్లా ఇలా తెలిపెను: "ఫలానా వ్యక్తి లేకపోతే అలా జరిగేది" అని పలుకుట. అల్లాహ్ భాగ్యమును తిరస్కరించుట. ఇబ్నె ఖుతేబా ఈ విధముగా తెలిపెను: "ఇది మా పూజితుల యోగ్యత చూపుట వలన లభించినది అని పలుకుట కూడా" ఈ వాక్యములో కూర్చబడినది. షేఖుల్ ఇస్లాం అబుల్ అబ్బాస్ ఇబ్నె తైమియా (రహ్మతుల్లా అలై) జైద్ బిన్ ఖాలిద్ జహనీ (రజి అల్లాహు అన్హు) హదీసు "ఈ ఉదయం నా దాసులలో కొంతమంది నన్ను విశ్వసించినారు. కొంతమంది తిరస్క రించినవారాయెను" అని అల్లాహ్ తెలిపెను. (ఈ హదీసు ఇంతకు ముందు వివరించబడినది) తరువాత "ఎవరైతే అల్లాహ్ కృపాకారుణ్యాలను వేరే వారి వైపునకు అను గుణ్యం చేస్తారో, అల్లాహ్‌కు భాగ స్వాములను కల్పిస్తారో అటువంటివారిని అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో, ప్రవక్త హదీసులో గట్టిగా వారించెను.

ఈ విషయమును విశదీకరించుటకు పూర్వపు మత గురువులు (అస్లాఫ్) ఈ ఉదాహరణలు పేర్కొనిరి: "కొంతమంది గాలి బాగా వీచింది" అని పలుకు దురు. "నావికుడు మంచి ప్రావీణ్యుడు, నేర్పరి" అని చాలా మంది పలుకుదురు. ఇటువంటి పలుకుల వలన మనిషి సులభంగా షిర్క్‌లోకి జారిపోతాడు.

## దీనిలో 4 అర్థ తాత్పర్యములు కలవు.

1. అల్లాహ్ ప్రసాదించిన భాగ్యములను గుర్తించి, తిరస్కరించుట.
2. అల్లాహ్ ప్రసాదించిన భాగ్యములను తిరస్కరించే పలుకులు ప్రజల వాడుకలో ఉన్నవి.
3. అల్లాహ్ భాగ్యములను తిరస్కరించునట్లు చేయు పలుకులు తెలుపబడెను.
4. ఒకే మనస్సులో అల్లాహ్ ప్రసాదించిన భాగ్యముల అంగీకారము, తిరస్కారము ఉన్నట్లు తెలుస్తుంది.